

బయట పులిలా గర్జించేవాడు ఇంట్లో పిల్లిలాగా వుంటాడు ... ఆ పిరికితనం పరపరాల మంచితనంతో కలగలిసి జీర్ణించిపోయి వుంటుంది. భార్యా, స్వంత పిల్లలు, చివరకు స్నేహితులు కూడా, మనిషిలోని మంచిని పిరికితనంగా అనువదించి చూడడం సహజం.

పాతబడ్డ చాపమీద నడుం వాల్చుకుని పడుకున్న జగన్నాథానికి నిద్ర పట్టడం లేదు.

ఎక్కడో దూరంగా పసిపిల్లవాడి ఏడుపు, గుడిసెల్లో ఎవరో దగ్గుతో అరుపులు, తాపులు తింటున్న పెళ్ళాం కేకలు, దగ్గర్లో ఉన్న కొబ్బరి కొమ్మలు, సన్నగా వీచే గాలికి చేసే చప్పుళ్ళు అతని చెవుల్లో పడుతున్నాయి.

మబ్బులు కప్పేయటం వల్ల చంద్రుడు అస్పష్టంగానూ, ఆకాశం మసక మసగ్గానూ ఉంది.

చాపమీద దొర్లుతున్న జగన్నాథం లేచి చుట్టూ చూశాడు. దూరంగా పెళ్ళాం చిన్న కొడుకును వేసుకుని నిద్ర పోతోంది. ఇంకో పక్క రెండో కూతురు పద్మ గచ్చుమీదే పొర్లుగా పడుకుని నిద్రపోతోంది. జగన్నాథం అలా చాపమీద చాలాసేపు కూచుని పడుకోవడానికి మళ్ళీ ప్రయత్నించాడు.

నిద్ర రావటం లేదు. రాదు.

ఈ మధ్య తనకి తరచూ నిద్ర పట్టటం లేదు. ఇలా అనారోగ్యంలోకి దింపేస్తుందేమో అన్న ఆలోచనకి భయపడి పోయాడు జగన్నాథం. పెళ్ళాన్ని లేపి 'నిద్ర పట్టటం లేదే' అని చెప్పి 'ఏం చెయ్యమంటావ్' అని సలహా అడగాలనిపించి, తిడుతుందేమో అని జంకి ఊరుకున్నాడు.

అతనికి ఒక్కసారి ఫ్యాక్టరీ హోరు చెవుల్లో గింగుర్లెత్తి నట్టయింది. ఇరవైమూడేళ్ళయి ఆ దిక్కుమాలిన ఫ్యాక్టరీ తననో యంత్రంగా చేసి తన్ని చెరుకుగా మార్చేస్తోంది.

ఎదుగూ బొదుగూ లేని జీవితం.

స్వేచ్ఛ, స్వతంత్రం లేని జీవితం.

గుర్తింపు లేని బతుకు.

వయసు మళ్ళి, అనుభవం ఉన్నా, ఒక్క సలహా కాని, సంశయం కాని తనని అడిగినట్టు జ్ఞాపకం లేదు ఇటు ఇంట్లోను, అటు ఆఫీసులోను.

ఎందు కడుగుతారు?

అవును—ఎందుకడగాలి? నిజమే తన సలహా ఎవరూ అడగరు. అటు భార్యా అడగదు, ఇటు ఫ్యాక్టరీ యజమాని అడగరు. ఒక్క మేనేజరు తప్ప. అదీ తనేదైనా తప్పు చేస్తే ఆ తప్పుకు కసురుతాడు—పిచ్చిలా తిడతాడు.

తన జీవితంలో తిట్లు తిన్న రోజులే ఎక్కువేమో.

మంచి మర్యాదా లేకుండా మాటికి మాటికి మాట్లాడే ఈసడింపుతో మాడిచే గయ్యాళి భార్యనూ ఏమనలేక పోయాడు. తన ప్రేమను తిరస్కరించిందని తెలిసి తనని తిట్టి వెళ్ళిపోయిన రాజేశ్వరిని ఏమనలేకపోయాడు. అప్పుడెప్పుడో ఫ్యాక్టరీ ప్రైవేటులో ఉన్నప్పుడు విధిలేక అప్పు తీసుకున్న డబ్బు టైంలో ఇవ్వలేక పోయానని తన బావమరిది తిట్టినప్పుడుకూడ ఏమన్లేదు తను. దానికి తన మెతకతనమే కారణమా? ఎదురు తిరగలేని గుండె దౌర్బల్యమా? ఏదీ తెలీదు.

కాని—

తనలోని మనిషిని, మంచిని గుర్తించిన వాడు మేనేజింగు డైరెక్టర్ ప్రకాశం. ప్రకాశంకీ తనకీ ముప్ఫై సంవత్సరాల పరిచయమే కాదు—దూరపు బంధుత్వం ఉంది. ఆ దూరపు బంధుత్వాన్ని, దగ్గర బంధుత్వంగా స్థిరం చేసుకునే లౌక్యం, వ్యవహారం, చొరవ తన దగ్గర లేవు.

కాని ఇప్పటి జీవితంలోను ఎదురవని పరిస్థితి విచిత్ర విషయం. ఎనిమిదినెలలయి ఫ్యాక్టరీ బాధ్యతంతా మేనేజర్ చేతికో పెట్టి బొంబాయి వెళ్ళిపోయాడు ప్రకాశం. ఈ ఎనిమిది నెలలూ పాలకోర క్రింద బతికినట్టుగా బతికారు కార్మికులు. నెలకు రావలసిన జీతాలు లేవు. బోనసులు లేవు. ఏమైనా అడిగితే లాసులో ఫ్యాక్టరీ నడుస్తోందనీ, వరుసగా ఎగుమతి చెయ్యందే ఏం లాభం లేదని దబాయింపు.

ప్రకాశ మీద, ఫ్యాక్టరీ మీద ఉన్న గౌరవంతో ఏం చెయ్యలేక పోయారు కార్మికులు. కొంతమంది సమ్మె గిమ్మె అని గోల చేసినా, అనుభవజ్ఞులు ప్రకాశం రాకవరకూ ఆగాలని సూచించారు.

ప్రకాశం వచ్చాడు.

కార్మికులకు న్యాయం జరగాలి.

---

దాట్ల నారాయణమూర్తి రాజు

"ఏం సిగ్గా" అనేది రాజేశ్వరి.

"సిగ్గా, గాడిద గుడ్డా" అనేవాడు తను.

"అబ్బో సిగ్గు. రేపు నన్ను నువ్వు పెళ్ళి చేసుకుంటే అప్పుడు." ఎగతాళి చేసేది రాజేశ్వరి.

"అప్పుడు చూద్దాంలే" పరుగెత్తే వాడు తను.

కాలం అలా సాగినా, ఇమ్మగా సాగిపోతున్న సమయాన వాళ్ళు పెళ్ళి సంబంధం తెచ్చారు తనకి.

"ఆ అమ్మాయి బాగుంటుంది. చదువు లేకపోయినా మంచి, మర్యాదా, పద్ధతీ ప్రతిష్ఠ ల్లోంచి వచ్చిన అమ్మాయి. పెరిశాస్త్రం లాగా రహస్యాంబ. అమ్మాయిని చూస్తావా?"

నాన్న నవ్వే అడిగారు. ఆ పెళ్ళి తన కిష్టమో లేదో తెలియని పూర్వం—"ఆ. అక్కర్లేదు. నాన్నా. నేను చేసుకోను కదా" అన్నాడు తను. అది భక్తి కాదు. భయం కాదు. అనాయకత్వం అని చాలా రోజులకి తెలిసింది తనకి.

ఆ రోజు సాయంత్రం రాజేశ్వరి తనకు కబురు పెట్టింది రాత్రి తొమ్మిదింటికి కలవమని.

తను వెళ్ళేసరికి కొమ్మ చలవలో కూర్చుని ఉంది రాజేశ్వరి.

"పెళ్ళి సంబంధం కుదిరిందటగా".

"అవును"

"చేసుకుంటావా"?

"..." మాట్లాడలేదు. ఆ క్షణంలో రాజేశ్వరిని చూస్తే భయమేసింది తనకి. ఇన్నాళ్ళలా రాజేశ్వరి ఎందుకో తనతో మాట్లాడటం లేదనిపించింది కాని, ఎందుకు మాట్లాడటం లేదో తెలిసింది కాదు. తన నోట మాట పెగల్లేదు.

చివరకు రాజేశ్వరి అంది:

"నా నా సంబంధం కుదిరింది."

"నిజమా!" అనగలిగాడు తను.

"లోకంలో నీకు తప్ప మరెవరికీ పెళ్ళి సంబంధాలు కుదరవా?"

"అదికాదు కాదు." తనకు ఏమనాలో తోచలేదు.

అలా చాలాసేపు గడిపారే తప్ప మాట్లాడుకో లేదు. రాజేశ్వరి మాట్లాడితే బావుణ్ణు అనుకున్నాడు తను. మాట్లాడలేదు. ఇద్దరూ నెమ్మదిగా నడుచుకుంటూ వచ్చారు. 'వస్తాను' మెల్లిగా అన్నాడు తను. అప్పుడు చూశాడు ఆమె కళ్ళల్లోకి. ఆ చీకట్లో అంతంత పెద్ద కళ్ళల్లో కన్నీటి మెరుపు.

రెండ్రోజుల్లో తన పెళ్ళి.

ఆ రోజు రాత్రి తన కెందుకో నిద్ర పట్టలేదు. ఆ వెన్నెట్లో ఆ డాబా మీద పడుకుని ఆ రాత్రి ఆలోచిస్తూనే ఉన్నాడు. అప్పుడూ ఇదే చంద్రుడు. ఇదే వెన్నెల్ని పిచ్చిగా అందరి మీద వెదజల్లుతూ పిచ్చి వాడిలా తిరుగుతున్నాడు.

ఘనంగా పెళ్ళి సంబరం.

రాత్రి రెండు గంటలకు రాజేశ్వరి పెళ్ళి.

ఆ దుఃఖంతో నిద్ర రావటం లేదు అనిపించింది తనకి.

ఏదో చప్పుడికి ఉలిక్కిపడి చూశాడు.

మంచం పక్కన ఆకారం మసకగా గుర్తుపట్టాడు.

రాజేశ్వరి.

'ఇక్కడా!' తనకి గాభరా పుట్టింది. ఎవరైనా చూస్తే ఏమనుకుంటారు. ఎంత ప్రమాదం పాపం. అదే మాట్లాడు రాజేశ్వరితో.

"అనుకోని—నాకేం భయం లేదు. నువ్వూ, నేనూ పెళ్ళి చేసుకుంటున్నాం అని చెప్తాను."

"పెళ్ళా. మనకా. నీ కేం పిచ్చెక్కిందా." రాజేశ్వరి ధైర్యానికి ఆశ్చర్యపోయాడు తను.

"అవును—పిచ్చే ఎక్కింది. తోబుట్టువుగానో, తల్లిగానో తప్ప మరే విధంగానూ చూడలేని నీ పిరికితనాన్ని చూసి. చిన్నప్పట్నించి కలిసి మెలిసి తిరిగినా ఆడపిల్ల మనస్తత్వం అర్థం చేసుకుని నీ అడంగితనాన్ని చూసి. . ." రాజేశ్వరి వెక్కి వెక్కి ఏడుస్తోంది. ఓదార్చటానికి తనకి మాటలు పెగల్లేదు.

"అవును. చల్లదనాన్ని చూసిన వెన్నెల్లో ఆ రాత్రే తను తేరిపారి చూశాడు. చీకటెలా చిత్రహింస చేస్తుందో చూశాడు.

నిజమే.

ఆ రాత్రే తన కనిపించింది—రాజేశ్వరికి ద్రోహం జరిగిందని. తను శుద్ధ మొద్దవతారమని. తనలోనే తెగింపూ ధైర్యం ఇసుమంతైనా లేవని. రావని.

ఏమని చెప్తాడు. రాజేశ్వరితో తను ఏమని చెప్ప గలడు. నిజమే. నీ వన్నట్లు పిరికితనం అడంగితనం పేరుకుపోయిన మనిషినని ఒప్పుకోగలడా? లేదు. ఒప్పుకో లేడు. తెగింపూ చాలదు.

"వెళ్ళండి—నాకు పెళ్ళి. పదివేలు కట్నం. మా నాన్న ఇవ్వగలడా." పిరికితనాన్ని కప్పిపుచ్చుకోవడానికి మరే ఉపాయం తట్టలేదు ఆ సమయంలో.

"ఛీ. మర్యాదగా మనసును చంపుకుంటావని నాకు తెలీదు. నీదీ ఒక బతుకేనా . ." రాజేశ్వరి విసురుగా 'వస్తాను'అంటూ మెట్లు దిగుతూ చివర మెట్టు దగ్గర నిలబడి తన వైపు చూస్తూ "పిరిగ్గాడ్ని" అనేసి చీకట్లోకి వెళ్ళిపోయింది.

"నిజమే. తను పిరిగ్గాడ్డే. నిజమే రాజేశ్వరీ. నిజం. నీ వన్నది నిజం. ఈ జగన్నాథం పిరిగ్గాడ్డే." తనలోతను ఆ రాత్రి గొణుక్కున్నాడు.

ఎంతమందికో సంతోషాన్నీ, వ్యర్థాన్నీ పంచి పెడుతున్న ఈ చీకటి రాత్రి... తన నెందుకు ఇంత బాధల ముళ్ళతో గుచ్చుతోంది. ఆలోచిస్తే వరదకాసారంలోకి తోసేస్తోంది.

జీవితంలో చాలా పోగొట్టుకున్నాడు—అలా అని ఈ అర్ధరాత్రే ఈ—ఈ విషాద నిశీథిలోనే తెలిసింది. జగన్నాథానికి. దాని క్కారణం కూడా తెలిసొచ్చింది. బతుకును కుంగదీయటానికి పిరికితనం అనారోగ్యం కన్నా బలమైందని ఇన్నేళ్ళ జీవితంలో మొట్టమొదటి సారిగా ఈ రాత్రే తెలిసింది. ఎవరో మహానుభావునికి బోధివృక్షం క్రింద జ్ఞానోదయం మైనట్టని పించింది.

'పిరిగ్గాడ్ని'.

"కాదు. రాజేశ్వరీ కాదు. ఈ జగన్నాథం పిరిగ్గాడ్ని కాదు." ఆవేశంతో అరవా లనిపించింది.

ఆ అర్ధరాత్రి శైలజని లేపి భానుమూర్తితో నీ పెళ్ళి నే దగ్గరుండి జరిపిస్తానని చెప్పాలనిపించింది. ఈ నిశ్చయానికి నిర్ణయానికీ తిరుగులేదని చెప్పాలనిపించింది.

ఫ్యాక్టరీలో ప్రకాశంతో మాట్లాడి వ్యాయం జరిపించాలి.

ఫ్యాక్టరీలో ప్రకాశంతో మాట్లాడి వ్యాయం జరిపించాలి.

అభిమానాన్ని, పౌరుషాన్ని చంపుకొని, బాధల్ని వేదనల్ని తన్లో తనే దిగమింగి చేతకాని వాళ్ళా ఇన్నేళ్ళు సర్వీసును మోస్తూ మసుగుతూ బతికిన వంతులేనా ఈ జగన్నాథం అని తన మార్పుకు ఆశ్చర్యపోవాలి.

అప్పటివరకూ సమస్యల చిక్కు ముళ్ళవల్ల అప్పట్నించి సంతోషం వల్ల జగన్నాథానికి ఆ రాత్రి మరి నిద్ర పట్టలేదు. ఎప్పుడు తెల్లవారుతుందో అని చాప మీద కాచుకూచున్నాడు.

తెల్లగా తెలవారింది.

అంత వెలుగు ఊరంతా నిండినా తన మనసులో కొండంత చీకటి ముసురుకున్నట్టనిపించింది.

"భయం చెప్పండి చెప్పారా. . . ఇప్పుడది కొంప ముంచింది. వాడెవడితోనో లేచిపోతూ ఉత్తరం రాసి పెట్టి వెళిపోయేంత అలుసిచ్చింది మీరే. . . నలుగుర్లో ఎలా తలెత్తుకోవడం. అది ఊరు దాటక ముందే నెతికి తీసుకురండి. వెళ్ళండి."

భార్య భరతనాట్యం చేస్తోంది.

"అలాగేనే" అన్నాడు జగన్నాథం.

'తొందరపడింది' మనసులో అనుకుని "వాళ్ళని పెళ్ళి చెయ్యాలేని ఈ తండ్రి అసమర్థతకి నలుగురి చేత నానా మాటలనిపించుకోక ముందే మంచి పని చేసింది. నేను చేద్దామనుకున్న పని అది చేసింది."

"మీరు చేద్దామనుకున్న పనా? మీ కేం మతి పోయిందా? పరువు ప్రతిష్ఠ. మీ కేం పిచ్చి. . ." ఎగాపెట్టిన భర్త కళ్ళల్లోకి చూసి ఆగిపోయింది భార్య. ఇన్నేళ్ళలో కనబడని ఎరుపది.

"ఇప్పుడు తన నెవడూ అడ్డ లేదు. తన కిక ఒసుక్కి భయానికి తావు లేదు." ఎప్పుడయినా తిరా గొచ్చే ఆ జంటని మనసారా ఆశీర్వదించి ఆదరించా లనుకున్నాడు. పైగుడ్డ భుజమ్మీద వేసుకుని గబగబా అడుగులేసుకుంటూ ఫ్యాక్టరీ వైపు నడిచాడు జగన్నాథం.

ఇన్నేళ్ళ తరవాత భర్తలోని ఈ వింత మైఖరికి ఆశ్చర్యపోవడం తప్ప, ఏమిటో అర్థం కాలేదు జగన్నాథం భార్యకు.

*

కావలెను

మా రాబోవు సాంఘిక చిత్రములో నటించుటకు క్రొత్త నటులు (25–30 సం. లోపు)—నటీమణులు (18–20 సం. లోపు) కావలెను. * తెలుగు బాగా మాట్లాడగలిగి, మంచి శరీర సౌష్ఠవము, వ్యక్తిత్వము కలవారు స్వహస్తాక్షర పూర్తి వివరములతో దరఖాస్తులు పంపవలెను.

Address:
Sri Suryanarayana Films
2-13-1/8, Hanuman Temple,
Trimulgherry Road
SECUNDERABAD-500 015